విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 08, నవంబర్ 2024

తాగునీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని కూడేరు గ్రామపంచాయతీ, కడదరగుంట, కూడేరు గ్రామాల యందు నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నదని,గ్రామ సర్పంచ్ లలితమ్మ,గురువారం కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కూడేరు గ్రామపంచాయతీ నందు హై ట్యాంకులు ఎన్నో ఏళ్ల తరబడి నవని ట్యాంకుల అన్నియు శీతలవస్థలో ఉన్నాయని మొత్తం ట్యాంకులు గుండా నీరు లీకేజీల అవుతున్నాయని,వాటి స్థలము యందు కొత్త ట్యాంకులు నిర్మించవలెనని,అలాగే శ్రీరామ్ రెడ్డి ప్రాజెక్టు నుండి నీరు సరిగా ప్రజలకు అందలేదని వెంటనే నీరు సరఫరాకు ఆటంకం కలగకుండా ప్రజలు దాహార్తిని తీర్చవలనని లలితమ్మ జిల్లా కలెక్టర్ ను కోరినట్లు ఆమె తెలిపారు.

జిల్లా కలెక్టర్‌కు సీపీఐ అభినందన

విశాలాంధ్ర-అనంతపురం : ఏబీఆర్ సామర్థ్యం పెంచేందుకు చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కి సీపీఐ జిల్లా సమితి తరఫున జిల్లా కార్యదర్శి సి.జాఫర్ గురువారం అభినందనలు తెలియజేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగభద్ర ప్రాజెక్ట్ ఎగువ కాలవ (టీబీపీహెచ్‌ఎల్‌సి) పరిధిలోని పీఏబీఆర్ (పెన్న అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) 11 టీఎంసీల నీటి నిల్వలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని హెచ్.ఎల్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను కలెక్టర్ వినోద్ కుమార్ బుధవారం ఆదేశించారన్నారు. స్థానిక బుడ్డప్ప నగర్‌లోని హెచ్‌ఎల్సీ భూసేకరణ, నిధులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారన్నారు. పీఏబీఆర్ పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 11 టీఎంసీలు కాగా ప్రస్తుతం ఐదు టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేస్తున్నారన్నారు. ఉరవకొండ, బెలుగుప్ప,కూడేరు మం డలంలోని వివిధ గ్రామాల పరిధిలో సుమారు 3,026 వేల భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. భూసేకరణకు సంబంధించిన నివేదిక వెంటనే తయారుచేసి ఉత్తర్వులు ఇవ్వడం రైతులలో ఆనందో త్సవాలు వెల్లి విరిసిందన్నారు. తక్షణం భూసేకరణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసి పీఏబీఆర్ ఆయకట్టు కింద ఉన్న భూములకు నీరు అందించగలరని హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గతంలో బిందు తుంపర సేద్యం కింద పీఏబీఆర్ కుడి ఎడమల కాలవ కింద 55 వేల ఎకరాలు సాగు చేసుకోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రూ.898 కోట్ల 60 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు.అతి తక్కువ వర్షపాతంతో పంటలు పండించే బిందు తుంపర సేద్యానికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,యుద్ధ ప్రాతిపదికన మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.హెచ్ ఎల్ సి ఆధునికరణ ద్వారా పీఏబీఆర్ 49 చెరువుల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని అందించాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

గంజాయి విక్రేతల ముఠాపై ఉక్కుపాదం

విశాలాంధ్ర - అనంతపురం : గంజాయి విక్రేతల ముఠా సభ్యులు 11 మంది గంజాయి విక్రేతలను అరెస్టు చేసినట్లు అనంతపురం అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి గురువారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా వేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారన్నారు. అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో స్థానిక నాల్గవ పట్టణ సి.ఐ కనుమూరి సాయినాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి ప్రత్యేక నిఘా వేయడం జరిగిందన్నారు. పక్కా రాబడిన సమాచారంతో 11 మంది ముఠాను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ దర్యాప్తు లో ఉన్న పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు. 20 కిలోల గంజాయి, కారు, 2 బైకులు, 11 సెల్ ఫోన్లు, రూ. 2,500/- నగదు ను ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు.ఈనేపథ్యంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి సరఫరాదారులు, విక్రేతలపైనే కాకుండా గంజాయి వినియోగదారులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దర్యాప్తు లో ఉన్న పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందనలు తెలియజేశారు అన్నారు.

రైతు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-పామిడి : మండలంలోని కాలాపురం గ్రామానికి చెందిన

బోయ జింకల మధు (40) అప్పుల బాధలు తాలలేక గురువారం ఉదయం గడ్డి మందు త్రాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. హుటా హుటిన పామిడి ఆసుపత్రికి తీసుకు నిరాగా అక్కడి వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమ ంగా ఉందని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రెఫర్ చేసి 108వాహనంలో తరలించారు. అతడికి భార్య రాజేశ్వరి, ఇద్దరు కుమారులు అఖిల్, మనోహర్ కలరని కుటుంభీకులు తెలిపారు.

దైవ దర్శనం కి వెళ్లి మృతి ఒడిలోకి..!!

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం మండలం బట్టువానిపల్లి గ్రామానికి చెందిన అంజినేయులు (35) మూడు రోజుల క్రితం తిరుపతి దైవ దర్శనం కోసం వెళ్లి అనుమానాస్పద స్థితిలో తిరుపతి లో మృతి చెందారు.మూడు రోజుల కిందట భట్టువానిపల్లి నుండి తిరుమల వెళ్లిన ఆంజనేయులు స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం తిరుపతికి వచ్చే లోపే మతి స్థిమితం కోల్పోయారు. పిచ్చి పిచ్చిగా ఫ్లయ్ ఓవర్ ఎక్కి కిందకు దూకుతా అని గట్టిగా అరవడంతో స్థానికులు తిరుపతి ఈస్ట్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని బట్టువానిపల్లి మాజీ సర్పంచ్‌కు సమాచారం ఇచ్చారు. ఆ సమాచారాన్ని ఆంజనేయులు కుటుంబ సభ్యులకు తెలిపిన మాజీ సర్పంచి తిరుపతి పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. అంతలోపే పోలీసులు అంజినేయులును వదిలేశారు. మతిస్థిమితం కోల్పోయిన ఆంజనేయులు సమీపంలోని రైల్వే ట్రాక్ పై పడుకోవడంతో రైలు మీద పోవడంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఉచిత ఇంటింటికీ చెత్త కుండీలు పంపిణీ

విశాలాంధ్ర-గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 12, 13 వ వార్డు కోటలో గురువారం చెత్త బుట్టలను సచివాలయ సిబ్బంది టీడీపీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ చెత్తను సేకరించడంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి చెత్త కుండీలను ప్రజలకు అందించడం జరిగిందని, ప్రజలందరూ చెత్తను చెత్త కుండీలలోనే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పవన్ కుమార్ యాదవ్,వెల్డింగ్ రాము,ఎచ్.ఎం.రసూల్ , హెచ్‌ఎం జిలాన్, జాఫర్,దేవేంద్ర రాయల్ ,రామంజి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు నిబంధనలు పాటించండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గంటౌన్: విద్యార్థిని, విద్యార్థులను ప్రభుత్వ అధికారులు దృష్టిలో ఉంచుకొని నిబంధనలు పాటించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు హనుమంతు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని గలప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లేదారిలో మద్యం షాపును ఏర్పాటు చేయడం తగదని, అధికారులు ప్రజాప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు దృష్టిలో ఉంచుకొని న్యాయంచేయాలని వారు పేర్కొన్నారు.

చలో విజయవాడను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - శెట్టూరు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఉసిరిపాటీ బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 16వ తారీకు విజయవాడ నగరంలో జరగబోయే ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఉద్యమ పోరాటం స్మరించుకుంటూ గురువారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సాకే గురుమూర్తి, తాలుకా గౌరవ అధ్యక్షులు అనంపల్లి రామన్న ఆధ్వర్యంలో చలో విజయవాడ సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిఎస్ చాంద్ భాషా, మండల అధ్యక్షులు వెట్టి.తిప్పే స్వామి, కంబదూరు మండల అధ్యక్షులు గంపల రామంజి, మండల అధికార ప్రతినిధి అనుపల్లి బాబు, మండల ఉపాధ్యక్షులు బసంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి స్టెరిలైజర్,ఫ్యూమిలేటర్ వితరణ

విశాలాంధ్ర- పామిడి : పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి స్థానిక సత్యసాయి సేవా సమితివారు గురువారం 25 వేల రూపాయలు విలువ చేసే స్టెరిలైజర్, ఫ్యూమిలేటర్ పరికరాలు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆసమితి అధ్యక్షుడు విశ్వనాథ మాట్లాడుతూ ప్రతి గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు మా ట్రస్టు ద్వారా ఇంతవరకు పాలు,బ్రెడ్డు,పండ్లు అల్పాహారం అలాగే ఆసుపత్రిలో కొరతగా వున్న పరికరాలను వితరణగా ఇస్తూ సత్యసాయి కృపకు పాత్రలు అవుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథు,సుధాకర్, హరి,నారాయణమూర్తి, పరుచూరి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని కోలగనహల్లి శ్రీధర్ ఘట్ట ఉద్దేహాల్ బీసీ కాలనీ లో జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవం పైన గురువారం వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. "ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్ష అని క్యాన్సర్ పై విజయం -స్రీనింగ్ తో సాధ్యం అని ఆల్కహాల్, పొగాకు ఉత్పత్తులు వాడటం,స్రీలకు ఎక్కువ రక్త స్రావం అవుట రొమ్ముల్లో గడ్డలు ఉండుట నోటి ద్వారా వచ్చే క్యాన్సర్‌ల పైన వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కుమార్ రాజు, గీత భార్గవి, సీ హెచ్ ఓ నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు శశికళదేవి,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వాణిజ్య రంగంలో దిగ్గజ కోర్సులు పై గురువారం గుంటూరుకు చెందిన మాస్టర్ మైండ్స్ వారిచే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాస్టర్ మైండ్ డైరెక్టర్ మోహన్ లఘు చిత్రం ద్వారా విద్యార్థులకు చార్టెడ్ అకౌంట్ కోర్సులు పై అవగాహన కల్పించారు. డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగపు అధిపతి నీలి వెంకటేశులు మాట్లాడుతూ ఇంటర్,డిగ్రీ కోర్సులలో కామర్స్ సబ్జెక్టుపై విద్యార్థులు అవగాహన పెంచుకుంటే సీఏను సులభంగా పూర్తి చేయవచ్చని తెలి పారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఓ కుటుంబానికి భరోసా

విశాలాంధ్ర-రాప్తాడు : టీడీపీ సభ్యత్వ నమోదుతో ఒక కుటుంబానికే భరోసా కల్పిస్తుందని, దీని ద్వారా గుర్తింపు కూడా వస్తుందని టిడిపి మండల ఇన్చార్జి ధర్మవరపు మురళీ అన్నారు. గురువారం ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదులో రాప్తాడు మండలం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, సర్పంచులు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. టీడీపీలో రూ.100తో సభ్యత్వం తీసుకుంటే రూ. 5లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందన్నారు. కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారి పిల్లల చదువులు, ఉద్యోగాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తుందన్నారు. రూ.లక్ష చెల్లిస్తే శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. టీడీపీని నమ్మిన వారికి అండగా ఉండే విధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. పార్టీలో ఏవైనా పదవులు కావాలన్నా లేదా ఇతర అంశాల్లో ప్రాధాన్యత ఉండాలన్నా సభ్యత్వ నమోదు తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సిసి రాము, గాలి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వలంటీర్ల ఆవేదనా సదస్సుకు తరలిరండి

ఏపి విఏ జిల్లా కన్వీనర్ జి.సంతోష్ కుమార్ పిలుపు

విశాలాంధ్ర - అనంతపురం : రాష్ట్రవ్యాప్తంగా రెండులక్షల అరవై వేల మంది మంది వాలంటీర్ల కు న్యాయం చేయాలనీ ఈ నేల 9న వాలంటీర్ల ఆవేదన సదస్సు విజయవాడలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ఉమ్మడి జిల్లాల వాలంటీర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్, అఖిల భారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఉమ నగర్ నీలం రాజశేఖరరెడ్డి భవన్లో సీపీఐ జిల్లా కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ఎన్నికల హామి నిలబెట్టుకోని వాలంటీర్స్ న్యాయం చేయాలని,అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా ,8 క్యాబినేట్ మీటింగ్స్ జరిగినా వాలంటీర్ల గురించి ఆలోచన చేయక పోవడం చర్చించక పోవడం వల్ల వాలంటీర్స్ అవేదన చెందుతున్నారన్నారు. వాలంటీర్లు కు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 9న విజయవాడలో వాలంటీర్ల గోడును ప్రభుత్వానికి వినిపించేయాలని వాలంటీర్లు ఆవేదన సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల హామీల ప్రకారం 10,000 గౌరవ వేతనం ఇవ్వాలని రాజకీయ ఒత్తులకు రాజీనామా చేసిన వాలంటీర్లు కొనసాగించాలని, బకాయి పడ్డ ఐదు నెలల గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. 9న విజయవాడలో జరిగేటటువంటి వాలంటీర్ల ఆవేదన సదస్సులో మాజీ శాసనసభ్యులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు, న్యాయవాదులు పాల్గొని వాలంటీ ర్లకు మద్దతు తెలియజేస్తారని వాలంటీర్ల సమస్య పరిష్కారం కోసం ఏ విధంగా ముందుకెళ్లాలనేటువంటి భవిష్యత్ కార్యాచరణ సదస్సులో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, మోహన్ కృష్ణ, వాలంటరీ శ్రీనివాస్, నందు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆకలి తీర్చండి

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాటు చేయాలి
- అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలు మాట్లాడాలి
- ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు హనుమంతరాయుడు, కుల్లాయిస్వామి

విశాలాంధ్ర - కళ్యాణదుర్గ టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పట్టణంలో వందలాది మంది విద్యార్థులతో ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నిబంధనలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ 2017-18లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతూ ఉన్నది. ఎన్నికల సందర్భంలో ఎన్డీఏ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఆ హామీని నిలబెట్టుకోవాలని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం లేక విద్యార్థినీ విద్యార్థులు అన్న క్యాంటీన్ల వైపు పరుగులు తీస్తూ ఐదు రూపాయల భోజనం తింటున్న పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పౌరులుగా ఉన్న విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం లేక బయట తినాల్సినటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థుల ఇబ్బందులను కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీని తక్షణమే అమలు చేసి విద్యార్థుల ఆకలి కేకలు తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యేలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని మాట్లాడి విద్యార్థుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, మంజునాథ్, జిల్లా సహాయ కార్యదర్శిలు వెంకట్ నాయక్, చందు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్, నియోజకవర్గం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిద్ధు, నవీన్, నాయకులు పవన్, హరికృష్ణ, మౌని, వర్ధన్, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టాను రాజ్యంగా నిర్మాణాలు...అధికారులు ఎక్కడ..?

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. కూతలేరు బ్రిడ్జి దగ్గర అక్రమ కట్టడాలను ప్రతిరోజు అధికారులు పరిశీలిస్తున్నారే గానీ అక్రమ కట్టడాలు ఏ మాత్రం తొలగించకపోవడం శోచనీయమని సీపీఐ నార్పల మండల కార్యదర్శి సాకే గంగాధర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు ఆక్రమణలను చూస్తున్నారే గాని అధికారులు తొలగించకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించకపోతే పోరాటాలకు శ్రీకారం చేపడతామని హెచ్చరించారు. అదే విధంగా కూతలేరు బ్రిడ్జి దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని,అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు.బ్రిడ్జి దగ్గర తరచూ ప్రమాదాల జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు తక్షణమే అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు చాపల రామాంజి,రమేష్, సీనియర్ నాయకులు నాగరాజు, గంగాధర్ ,సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

నా ఇల్లు నాకు అప్పగించండి

విశాలాంధ్ర-కణేకల్లు : మానవతా విలువలు లేని కొందరు దుర్మార్గులు వికలాంగుడి అనే జాలి దయ లేకుండా అతని నివాసం ఉన్న ఇంటి నుండి అతనిని గెంటివేశారు. ఈ సంఘటన కనేకల్‌లోని బిదురుకుంతం గ్రామానికి చెందిన శారీరక వికలాంగుడైన విజయ్ కుమార్ కి ఆర్డిటి ఇంటిని గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించి వికలాంగుడైన విజయ్ కుమార్ ను ఆ ఇంటిలో నుంచి గెంటివేశారు. ఆర్డిటి ఇంటిని కబ్జా కోరల నుండి విడిపించి వికలాంగుడు విజయ్ కుమార్‌కు అప్పగించాలని కళ్యాణ్ దుర్గం ఆర్డీవోకి వికలాంగుల హక్కుల జాతీయ సంఘం జిల్లా అధ్యక్షులు వసంత కుమార్ తదితరులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు ఒక పత్రిక ప్రకటనను గురువారం విడు దల చేశారు. వారు మాట్లాడుతూ కనేకల్లు మండలం బిదురుకుంతం గ్రామానికి చెందిన లింగాయతు శివకుమార్ కుమారుడు విజయకుమార్ వికలాంగుడు శ్రీలక్ష్మి సంఘం సభ్యుడుగా 2019 సంవత్సరంలో ఆర్‌డిటి సంస్థ ఇల్లు మంజూరు చేశారు. సర్వే నంబర్ 15 లో ఇంటిని నిర్మించుకున్నాడని తెలిపారు. ఈ ఇంటిని కోటిరెడ్డి అనే వ్యక్తి తన పలుకుబడితో బలహీ నుడైన వికలాంగుల ఇంటిని ఆక్రమించి బయటకు నెట్టి వేశారని ఆరోపించారు. వికలాంగుడికి మద్దతుగా వచ్చేవా రని రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. తన తండ్రి పాత ఇంటిలోనే వికలాంగుడు విజయ్‌కుమార్ నివాసం ఉంటు న్నారు. ఆక్రమించిన ఇంటిని వికలాంగుడైన విజయకు మార్‌కు అప్పగించాలని ఆగ్రామ పెద్దలు గోపాల్ బసవ రాజు రుద్ర గౌడ సుమ తదితరులు తీర్మానం చేసి కోరుతు న్నారు. ఇదే విషయాన్ని కళ్యాణ్ దుర్గం ఆర్డీవో కి వికలాంగుల సంఘం సభ్యులు వసంత కుమార్, రాజేష్, ధన స్వామి, రాజన్న, రామాంజనేయులు, దివ్యాంగుడు తండ్రి శివ కుమార్ తో కలిసి తమకు న్యాయం చేయాలని విన్నవించారు. దీనికి ఆర్డీఓ స్పందించి త్వరలోనే వికలాంగుడికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నిర్లక్ష్యం వీడతారా..రంగంలోకి దిగమంటారా..!

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : గత ఐదేళ్లుగా ఉన్న నిర్లక్ష్యమే..ఇప్పటికీ అధికారుల్లో కనిపిస్తోందని.. మీరు ఆ నిర్లక్ష్యం వీడకపోతే నేనే ఫీల్డ్ లోకి దిగి పని చేయాల్సి ఉంటుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయ న 18వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు ,ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పర్యటించారు. ఉదయం 7 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్ల సమస్యల గురించి ప్రజలు వివరించారు. కనీసం డ్రైనేజీలు కూడా శుభ్రం చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో టీడీపీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ... గతంలో 35 అడుగులకు పైగా ఉన్న రోడ్లు నేడు 20అడుగులకు కుచించుకపోయాయని.. ఇలా ఆక్రమణలు ఉంటే డ్రైనేజీలు, రోడ్ల పరిస్థితి ఏంటని అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు ఆర్.కె నగర్ లో నెల క్రితం చిన్న కల్వర్టు నిర్మించమని చెప్తే.. అధికారులు ఇప్పటివరకు పని చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇలాగే నిర్లక్ష్యంగా ఉంటే నేనే ఫీల్డ్ లోకి దిగి పని చేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. మరోవైపు టవర్ క్లాక్ వద్ద ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ లో చెత్తాచెదారంపై ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరం నడిబొడ్డున ఇంత విలువైన మున్సిపల్ కాంప్లెక్స్‌లో చెత్తాచెదారం, మద్యం బాటిళ్లు ఉండటం ఏంటని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే వీటన్నిటిని శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు.

క్యాన్సర్ మహమ్మారిని తరిమికొడదాం

విశాలాంధ్ర-శింగనమల : మండలంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని కలియతిరిగి తనిఖీచేపట్టారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వంలో నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో వినయపూర్వకంగా ఉండాలని ఓర్పు సహనం అవసరమని, ఎవరైనా రోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. ఆసుపత్రి కమిటీ చైర్ పర్సన్‌గా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, కమిటీ సభ్యులు గా ఎంపీడీవో ఇతరమండల అధికారులు ఎన్నికయ్యారు.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి... ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీసమీక్ష నిర్వహించారు. అధికారులు ప్రజలకు చేరువలో ఉండి సమస్యలు పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మండల స్థాయి అధికారులు, వీఆర్వోలు విలేజ్ సర్వేయర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని బుగ్గ గ్రామం వద్ద ఆరు అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా అవుకు మండలంకి చెందిన ఆరు ఇసుక ట్రాక్టర్లు చుక్కలూరు దగ్గర పెన్నానదిలో అక్రమంగా ట్రాక్టర్లకు ఇసుక లోడ్ చేసుకొని నంద్యాల జిల్లాకి వెళ్తాండగా బుగ్గ గ్రామ సమీపంలో పట్టుకొని తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేయడమైనదని చెప్పారు.

సాంకేతిక ఆవిష్కరణలు.. దేశానికి పునాది

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: సాంకేతిక ఆవిష్కరణలు దేశానికి పునాది వంటిదని జేఎన్టీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ కృష్ణయ్య పేర్కొన్నారు. గురువారం అనంతపురం జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్సు విభాగంలో మూడు రోజుల పాటు జరిగిన జరిగే ఆధునిక కంప్యూటింగ్ (సూపర్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్) నిర్వహించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ సదస్సులతో సరికొత్త ఆలోచనలు,అమలు, పారిశ్రామిక, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయన్నారు.కంప్యూటర్ రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు నిరంతరం అన్వేషణ చేపడుతూ పుస్తకాలలోని అంశాలతో పాటు వాస్తవిక కోణంలో అధ్యయనం చేయాలని సూచించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ప్రతిభవంతులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, కోఆర్డినేటర్‌గా ఆచార్య ఎ.పి. శివకుమార్ , కో కోఆర్డినేటర్‌గా ఆచార్య ఆర్.రాజ శేఖర్,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్లు చోరీ

విశాలాంధ్ర-బెలుగుప్ప: మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ పొలాల్లో విద్యుత్ మోటార్లు, స్టార్టర్లు ఇతర సామాగ్రి చోరీ చేసిన అన్వర్ బాషాని మండల పోలీసులు అరెస్ట్ చేశారు.ఇతని నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని రిమాండ్కు పంపించారు. కాల్వపల్లి , రామసాగరం , గంగవరం పలు గ్రామాల్లో వ్యవసాయ పనిముట్లు సుమారు 1.90 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

రైఫిల్స్ షూటింగ్లో విజయం

విద్యార్థికి అభినందన

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : కోర్ట్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వీ తీక్షన్ సాయి అనే విద్యార్థి అండర్ 14 విభాగంలో రాజమండ్రిలో జరిగిన స్టేట్ లెవెల్ రైఫిల్ షూటింగ్ పోటీలలో తృతీయ బహుమతిని సాధించాడు గెలుపొందిన ఈ విద్యార్థిని ఏజీఎం సుబ్బారెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించారు ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థి కృషికి కారణమైన తల్లిదండ్రులని ఉపాధ్యాయులను ప్రశంసలతో అభినందించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబస్సుం ఏఓ గోపాల్ డీన్లు అప్పలనాయుడు సిరాజుద్దీన్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 08, నవంబర్ 2024

గౌతం కుటుంబానికి అండగా ఉంటాం

విశాలాంధ్ర-బుక్కపట్నం: వైసిపి వర్గీయుల వేధింపులకు తాళలేక ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన గౌతం కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తనయుడు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి బాధిత కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. వేధింపులకు గురిచేసిన వైసిపి వర్గీయులు చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. మృతుని కుటుంబాన్ని గురువారం పరామర్శించి గౌతమ్ అంత్యక్రియల్లో పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి హాజరయ్యారు. వైసిపి కార్యకర్తల వేధింపులకు గురై ఆత్మహత్యకు పాల్పడి బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన గౌతమ్ మారాలకు భౌతికాయాన్ని తీసుకొచ్చారు. పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి గౌతమ్ అంత్యక్రియలకు హాజరై భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గౌతమ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెబుతూ ఓదార్చారు అన్ని విధాలుగా ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తో పాటు పల్లె కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్, అప్పస్వామి నాయుడు,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి : ఏఐఎస్ఎఫ్ 49 వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు జరిగే మహాసభలను జయప్రదం చెయ్యాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.వేమయ్య యాదవ్ ఏఐఎస్ఎఫ్ 49 వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్య క్షులు ఎం.వేమయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు శేషం మహేం ద్ర మాట్లాడుతూ విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయ కరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.యువగళం పాదయాత్రలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ బిసి, ఎస్సీ,ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను రూ.2500కు పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగంలో ఉన్న సమస్యలపై విజయనగరంలో జరుగుతున్న మహాసభలలో సుదీర్ఘంగా నాలుగు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు ఈ మహాసభలు వేదిక కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధు నాయక్, రైతు సంఘం చౌడప్ప, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గణేశ్, నియోజవర్గ ఉపాధ్యక్షుడు బన్నీ,బాను కోశాధికారి శ్రీకాంత్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షాహిద్, మళ్ళీ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్, పట్టణ నాయకులు సాయి,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో మృతి చెందిన తండ్రి, కూతురు కుటుంబానికి నివాళులు అర్పించిన మంత్రి

విశాలాంధ్ర-ధర్మవరం: పెనుకొండ మండలం రోద్దం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ ఈనెల ఆరవ తేదీ రోడ్డు ప్రమాదంలో రమేష్ తో పాటు కూతురు భవిత కూడా మృతి చెందడం జరిగింది. ఈ సంఘటన జిల్లాలో తీవ్ర విషాదాన్ని కలిగించింది.సమాచారం అందుకున్న మంత్రి తన ఎన్డీఏ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబుకు సమాచారాన్ని అందించారు. తదుపరి హరీష్ బాబు ధర్మారం పట్టణంలోని పోతుకుంట రోడ్డులో గల వారి ఇంటికి స్వయంగా వెళ్లి, మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమని, మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటామని హరీష్ బాబు తెలిపారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫోన్ ద్వారా రమేష్ భార్యను ఓదార్చారు. ప్రభుత్వం అన్ని రకాలుగా మీకు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డోల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-కదిరి : 15వ ఆర్థిక ప్రణాళిక సంఘం యానువల్ డెవలప్మెంట్ ప్లాన్ ప్రతిపాదన కోసం అత్యవసర కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ నజీమున్నిసా కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఏ కౌన్సిల్ సమావేశంలో శానిటేషన్ నీటి సరఫరా, రోడ్లు, కాలువ పనులు పై జరిగే సమావేశానికి ప్రతి కౌన్సిలర్, వార్డు మెంబర్లు, కో ఆప్షన్ మెంబర్లు హాజరు కావాలని కోరారు.

ల్యాబ్ టెక్నీషియన్స్‌కు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ధర్మవరం : రెండు రోజుల క్రిందట ధర్మారం పట్టణానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్స్ ప్రదీప్, ఇతీష్ ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడటం జరిగింది. ఈ సమాచారంతో ధర్మవరం మెడికల్ ల్యాబ్స్ టెక్నీషియన్ అసోసియేషన్ వారు వారి ఇంటికి స్వయంగా వెళ్లి 22 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ప్రకాష్, కరుణాకర్ ,అంజన్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆదాయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - ధర్మవరం : పురపాలక సంఘ కార్యాలయ మునకు ఆదాయానికి సచివాలయ ఉద్యోగులు కృషి ఎంతో అవసరమని మున్సి పల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యాల యంలో సచివాలయ కార్యదర్శులకు అవినీతి కార్యదర్శులతో మున్సిపాలిటీ అభివృద్ధిపై సమావేశాన్ని నిర్వహించి, వివిధ విషయాలపై వారు చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఆస్తి పన్ను రూ.13.77 కోట్లు, నీటి పన్ను 8.88 కోట్ల రూపాయలు, ఖాళీ స్థలాల పన్ను 90 లక్షల రూపాయలు ఇంకను బకాయి కలదని తెలి పారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు వెళ్లి ఈ బకాయి లను వసూలు చేయాలని వారు ఆదేశించడం జరిగిందని తెలిపారు. అన్ని వార్డుల కార్యదర్శులు పన్నులపై ప్రత్యేక దృష్టి సారించి తమ సహాయ సహకారాలను మున్సిపాలిటీ అందించాలని తెలిపారు.

సంకేపల్లి సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం సంకేపల్లి గ్రామ సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన ముదిగుబ్బ ఎంపిపి గొడ్డు మర్రి ఆదినారాయణ యాదవ్. అనంతరం సచివాలయ సిబ్బంది రోజు హాజరు అవ్వుతున్నారా లేదా అని రిజిస్ట్రార్ ను పరిశీలించి సర్వేయర్ సంతకం లేదు అని ప్రశ్నించగా సచివాలయ సిబ్బంది సర్వేయర్‌కి ఫోన్ చేసి మాట్లాడి మీ యొక్క విధులు సక్రమంగా నిర్వహించమని సూచించారు. తర్వాత గ్రామ హెల్త్ సెంటర్ లో రోగులు రోజుకు ఎంత మంది వస్తున్నారు, రోగులకు సరిపడ మందులు ఉన్నాయా, ప్రతి ఒక్క రోగికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

రెవిన్యూ భూ సమస్యలపై గ్రామసభలు

విశాలాంధ్ర-గుడిబండ : రెవిన్యూ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ఆదేశాలతో ఈనెల 8 నుంచి రెవిన్యూ గ్రామాల వారిగా 8 రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తునట్లు తహసీల్దార్ కరుణాకర్ తెలిపారు. 8న రాళ్లపల్లి,శంకరగళ్ళు 12న ముత్తుకూరు, 13 కే కాతి, గ్రామ సచివాలయం లో గ్రామసభ ఉంటుందన్నారు. 14 న మోరబాగల్ 15న కరికెర 19న కొంకల్లు, 20న యస్.రాయపురం,21న చిగతుర్పి,22న కుంబార నాగేపల్లి, 26న మందలపల్లి, 27న గుణే మోరబాగల్, 28న గుడిబండ రెవిన్యూ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.భూ సమస్యలు ఉన్నా రైతులు తమ తమ పరిధిలో జరిగే గ్రామసభలకు వెళ్లి తమకు చెందిన భూ సమస్యలపై తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కరుణాకర్ తెలిపారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరం: బాల్య వివాహాలపై 25వ వార్డులోని ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని టిడిపి ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా వారు సచివాలయంలో సచివాలయ ఉద్యోగస్తులకు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బాల్య వివా హాలను పూర్తిగా నిషేధించాలని, ప్రజల్లో చైతన్యం పరిచేలా బాల్యవి వాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిమీద ఉందని తెలిపారు. బాల్యవివాహాలను 18 సంవత్సరాల లోపు చేయరాదని, అలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకొంటామన్నారు. తదు పరి 25వ వార్డుకు బాల్యవివాహాల జరగకుండా ఓ కమిటీని ఏర్పాటు చేస్తూ చైర్మన్గా భీమినేని ప్రసాద్ నాయుడు, సచివాలయ అడ్మిన్ సాయి ప్రకాష్, పాఠశాల హెచ్ఎం నాగప్ప, గ్రామ సమైక్య సభ్యురాలు పుష్పలత, ఏఎన్ఎం కాత్యాయని, అంగన్వాడీ కార్యకర్త తులసమ్మ, రక్షిత, కన్వీనర్ గా మహిళా పోలీస్ ఉమాదేవిలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

యువకుడు ఆత్మహత్య..ముగ్గురు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-పుట్టపర్తి: బుక్కపట్నం మండలం మారాలలో వైసీపీ నాయకుల వేధింపులు తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు. గురువారం డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిందితులపై 306 ఐపిసి సెక్షన్ ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశామన్నారు. నారాయణస్వామి ఆయన కుమారుడు గౌతమ్‌పై వైసీపీ నాయకులు రామమోహన్, ప్రసాద్, గోపి,సన్న రాములు వేధించారని, దీనికి సంబంధించి ఇటీవల బుక్కపట్నం పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారన్నారు. మాపైనే కేసు పెడతావా మిమ్మల్ని చంపుతామని మరోసారి వైసీపీ నాయకులు బెదిరించడంతో భయాందోళనకు లోనైన గౌతమ్ నవంబర్ రెండో తేదీన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు తెలిపారు. తీవ్ర గాయాలతో ఈనెల ఆరవ తేదీన గౌతమ్ బెంగళూరులో మృతి చెందాడని తెలిపారు.ఘటనకు సంబంధించి ప్రసాద్, గోపి,సన్న రాములును అరెస్టు చేశామని తెలియజేశారు.పరారీలో ఉన్న రామమోహన్ అనే నిందితుని కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.జూలై నెలలోనే వైసీపీ నాయకులు వేధిస్తున్నారని బుక్కపట్నం పోలీసు స్టేషన్ లో టిడిపి కార్యకర్తలు ఫిర్యాదు చేస్తే ఒక ఏఎస్ఐ ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేయలేదని ఈ విషయం కూడా మా దృష్టికి వచ్చిందని డిఎస్పి తెలియజేశారు. విచారణ అధికారి ఇచ్చే నివేదిక ఆధారంగా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి ఆఏఎస్ఐపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ సీఐ సునీత, బుక్కపట్నం ఎస్సై కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-గోరంట్ల: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు ఆలోచనతో గతంలోని విద్యుత్ సంస్కరణలకు అమలకు శ్రీకరం చుట్టాడని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. గురువారం గుంటూరు జిల్లా నుండి తాళ్లాయపాలెంలో రూ.505 కోట్లతో నిర్మించిన 400/220 కేవీ గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ ఉపకేంద్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఇదే ప్రాంగణం నుండి రూ.702 కోట్లతో నిర్మించిన 5 సబ్ స్టేషన్లు ప్రారంభించి, రూ.4,665 కోట్లతో చేపట్టనున్న 14 ఏపీ ట్రాన్స్ కో పనులకు వర్చువల్‌గా మంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు ,పెనుగొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలంలోని బి. గొల్లపల్లి గ్రామంలో 220/132 కె.వి. విద్యుత్ ఉపకేంద్రం, వర్చువల్ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి ప్రారంభించారు. గోరంట్లలోని బి.గొల్లపల్లిలో వర్చువల్ కార్యక్రమాన్ని వీక్షించేందుకు పాల్గొన్న రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి, కలెక్టర్ టీఎస్ చేతన్,ఆర్‌డిఓ సువర్ణ ,తహసిల్దార్ మారుతి, ఎంపీడీవో నరేంద్ర కుమార్,ఏపీ ట్రాన్స్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖమంత్రి మాట్లాడుతూనాణ్యమైన విద్యుత్ అందించుట.ఓల్టేజి హెచ్చు తగ్గుల సమస్యలు, విద్యుత్ ప్రసార నష్టములు పరిష్కారం వ్యవసాయానికి పగటి పూట 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రూ.6 వేల కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టులు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారని అదేవిధంగా గోరంట్లలో 78.98 కోట్ల రూపాయలుతో విద్యుత్ ఉపకేంద్రంను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని మంత్రి సవితమ్మ అన్నారు. ఈ సబ్ స్టేషన్ వల్ల గోరంట్ల, చిలమత్తురు,పుట్టపర్తి మండలాల్లో 1,50,000 మందికి వినియోగదారులకు లబ్ది పొందుతుందని మంత్రి తెలియచేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సౌర వనరును సమగ్రంగా సంపూర్ణంగా వినియోగించుకోగలిగితే విద్యుత్ కొరతను అధిగమించవచ్చునని తెలిపారు. 2024 సంవత్సరం నందు ప్రభుత్వం సౌర విద్యుత్ ఏర్పాటు కొరకు రైతుల నుంచి భూమిని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కో అధికారులు వి శ్రీధర్, కే బాలకృష్ణ నాయక్ ,బాలాజీ, వరప్రసాద్, సర్పంచ్ రామాంజనేయులు,మండల కన్వీనర్ సోమశేఖర్, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -పుట్టపర్తి : జిల్లాలో అర్హులు దీపం పథకం ద్వారా లబ్ది పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాత్రికేయ సమావేశం నిర్వహించి లబ్ధిదారులు దీపం-2 పథకం ద్వారా లబ్ది పొందుటకు ప్రభుత్వ నియమాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీపీఎల్ తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్ అనుసంధానం చేసుకున్న వినియోగదారులకు ప్రతి ఆర్థిక సంవత్సరానికి మూడు ఉచిత ఎల్పిజి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. శ్రీ సత్యసా జిల్లాలో మొత్తం 5,72,517 గ్యాస్ కనెక్షన్లకి ఈ పథకం ద్వారా అర్హులందరూ లబ్ది పొందుతున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గత నెల 31 వ ఈ పథకం ప్రారంభించబడిందని తెలిపారు.జిల్లాలో దీపం-2 పథకాన్ని సక్రమంగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్యాస్ బుక్ చేసుకున్న వాళ్లకి 24 గంటల నుండి 48 గంటల్లో గ్యాస్ సిలిండర్ డెలివరీ చేపడుతుందని, అలాగే డెలివరీ చేసిన సిలిండర్ కి మాత్రమే సబ్సిడీ మొత్తం జమ చేయబడుతుందని తెలిపారు. ఒక కుటుంబానికి ఒక వినియోగదారుకు మాత్రమే లబ్ధి చేకూర్తుందన్నారు. ముఖ్యంగా తెలుపు ఏ ఏ వై అన్నపూర్ణ కార్డులు పనిచేసే విధంగా ఉండవలెనని అలా లేనియెడల సబ్సిడీ వారి ఖాతాలో జమ కాదని తెలిపారు. లబ్ధిదారులు తమ ఆధార్ నెంబర్ను సరిచేసుకొని ఉండవలెనని సూచించారు. తెలుపు రేషన్ కార్డులు కలిగి నవారికి గ్యాస్ కనెక్షన్ క్రియాశీలకంగా ఉన్న ప్రతి ఒక లబ్దిదారునికి దీపం పథకం వర్తిస్తుందన్నారు.సబ్సిడీ వివరాలు కొరకు ఫోన్ నంబర్లను సంబంధిత బ్యాంక్,గ్యాస్ ఏజెన్సీలలో మార్చుకోవాల్సిందిగా తెలిపారు. గ్యాస్ కనెక్షన్ పొందే క్రమంలో ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టర్ కార్యాలయంలోని పౌరసర ఫరాల శాఖ అధికారిని సంప్రదించవచ్చునని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డి, ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఓడిసి క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్‌గా రవీంద్ర

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : ఓడిసి క్లస్టర్ ఐకేపీ డిఆర్డీయే ఏరియా కోఆర్డినేటర్‌గా రవీంద్ర నియమితులైయ్యారు. ఈమేరకు జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. స్థానిక పల్లవి మండలి సమైక్య కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీ రవీంద్ర మాట్లాడుతూ అర్హులైన ప్రతి మహిళా సంఘానికి విరివిగా రుణాలు అందజేసి, ప్రతి మహిళా సభ్యురాలుని లక్ష్యాధికారుణి చేయడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వం అందజేసిన రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానిక పల్లవి మండల సమైక్య కార్యాలయంలో ఏసీ రవీంద్ర ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది చెన్నకేశవులు, చంద్రా రెడ్డి, రమణ, వేణుగోపాల్, సమైక్య లీడర్ వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ వివోఏలు రమణ, బాలు, మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - హిందూపురం : నేడు తుమకుంట సబ్ స్టేషన్ నందు మరమ్మతుల కారణంగా హిందూపురం రూరల్ పరిధిలోని గోళాపురము, తూమకుంట, చౌళూరు, సంతెబిధనూర్, బేవినహళ్లి, ఊడుగులపల్లి, నక్కలపల్లి, సంజీవ్ రాయనపల్లి, కిరీకెర, బసనపల్లి, దేవరపల్లి, కొటిపి, కగ్గల్లు, సుబ్బిరెడ్డి పల్లి అప్పలకుంట గ్రామాలు నందు నేటి ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలందరూ సహకరించాలని, హిందూపురం రూరల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ జబీవుల్లా పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

నేటి నుంచి రెవిన్యూ గ్రామసభలు

విశాలాంధ్ర-రొళ్ల: నేటి నుంచి గ్రామ రెవిన్యూ సమస్యలు పరిష్కరించడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ తహసీల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం నుంచి ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవిన్యూ గ్రామాల వారిగా 8రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8న ఎం.రాయాపురం, 12న బి.జి హళ్లి గ్రామ సచివాలయంలో, 13న మల్లినమడుగు గ్రామ సచివాలయంలో గ్రామ సభలు ఉంటాయన్నారు.14న కాకి, 15న దొడ్డేరి, 19న రత్నగిరి, 20న గుడ్డగురికి, 21న హులికుంట,22న హెూట్టెబెట్ట, 26న రొళ్ల-1, 27న రొళ్ల-2 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు తమ తమ పరిధిలో జరిగే గ్రామసభలకు వెళ్లి తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జ్ తహసీల్దార్ భాగ్యలక్ష్మి సూచించారు.

స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ధర్మవరం : యుటిఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ ఆర్.రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని బిఎస్సార్ మున్సిపల్ ఉన్నత పాఠశాల యందు యుటిఎఫ్ జిల్లా మున్సిపల్ కన్వీనర్ బిల్లే రామాంజనేయులు, స్థానిక నాయకులు రాంప్రసాద్ ,హరిశంకర్ ,ప్రదీప్ కుమార్ తదితరులతో కలిసి యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభల పోస్టర్లను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నవంబర్ 10వ తేదీ ఆదివారం రోజున 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కదిరి పట్టణములో జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలు ఎంతో ఆశతో తెచ్చుకున్న నూతన ప్రభుత్వం ఉద్యోగుల కోరికలను మన్నించి పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, బకాయి పడ్డ డి ఎ, అండ్ పి ఎఫ్, ఏపీ జి ఎల్ ఐ సి మొత్తాలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.విద్యార్థుల అపార్ నంబర్ జెనరేట్ లో ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఈటీ రమేష్,హాకీ విద్యార్థి భవితకు నివాళులు అర్పించిన మంత్రి



విశాలాంధ్ర - ధర్మవరం : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి ఈ టిగా పనిచేస్తున్న రమేష్ పెనుకొండలో నివాసం ఉంటూ తనకున్న ఇద్దరు కూతుర్లను శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివిస్తున్నాడు. పెద్ద కూతురు సాయి భవిత హాకీ పోటీలలో 3,4,5 తేదీలలో నెల్లూరు జిల్లాలో పాల్గొని జాతీయస్థాయికి ఎంపిక కావడంతో వారు 6వ తేదీ ధర్మవరం వచ్చారు. అక్కడ నుండి పెనుకొండ కు వస్తుండగా గుట్టూరు కనుమ వద్ద వెనకనుంచి బొలేరో వాహనం ఢీకొట్టగా ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే గుట్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం పెను కొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సాయి భవిత మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు. తీవ్రంగా గాయపడిన రమేష్‌ను మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. సమాచారం తెలుసుకున్న పెనుకొండ ఎమ్మెల్యే,మంత్రి సవిత ధర్మవరంలోని వారి ఇంటి దగ్గరకు వెళ్లి భౌతిక కాయనికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.మంత్రి సవిత మాట్లాడుతూ ఇటు వంటి ఘటన జరగడం దురదృష్టకరమని, తండ్రి కూతుర్లకు ఆత్మశాంతి కలగాలని, మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకుడు మృతి

విశాలాంధ్ర-బుక్కపట్నం : వైసీపీ నాయకులు బెదిరింపుతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన యువకుడు గౌతమ్ బుధవారం రాత్రి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. గత నాలుగు రోజుల క్రితం వైసిపి నాయకుల బెదిరింపుతో మనస్థాపాకు మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి తీవ్రంగా గాయపడిన గౌతమ్ బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-లేపాక్షి ,హిందూపురం : లేపాక్షి పరిధిలోని గలిబిపల్లి గ్రామంలో చౌడప్ప అనే వ్యక్తి కిడ్నీవ్యాధి తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆలయ చైర్మన్ కరణం రమానందన్ గురువారం ఉదయం చౌడప్ప స్వగృహానికి వెళ్లి పరామర్శించి బాధితునికి మనో ధైర్యం చెప్పి తన వంతుగా 10, వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.రమానందన్కి చౌడప్ప కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ కుమారుడు బోర్ల అంజినరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - హిందూపురం : విజయనగరం జిల్లాలో ఈ నెల 27-30 వరకు జరగబోయే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, గురువారం పట్టణంలోని ఎక్సైజ్ సీఐ. లక్ష్మి దుర్గయ్య చేతుల మీదుగా వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, నియోజకవర్గ కోశాధికారి పవన్, పట్టణ కార్యదర్శి గోపి, పట్టణ నాయకులు జహీద్, నూర్, అమీన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు బాలుడు ఎంపిక

విశాలంధ్ర - ధర్మవరం: రాష్ట్ర స్థాయిలో ఈ నెల నవంబర్ 09 తేదీ నుండి 11 తేదీ వరకు శ్రీకాకు ళంలో జరిగే 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జిఎఫ్)రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ పోటీల్లో లో పాల్గొనే అండర్ 19 విభాగంలో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ జట్టులో బాలుర విభాగంలో విజయ్ తరుణ్ ఎంపికయ్యారని ధర్మాంభ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్టోబర్ 21వ తేదీన తేదీన అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్ నందు వీరు ప్రతిభా చూపి ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపికయ్యారు అని తెలిపారు.వీరి ఎంపిక పట్ల అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డి,కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రస్థాయిలో స్థాయిలో వీరు రానించి ధర్మవరంకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారుడు గురువారం రోజున బయలుదేరి శ్రీకాకుళం కి వెళ్లారు.

వీఆర్ఏ మృతి

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్తచెరువు వీఆర్ఏ చిన్న రామన్న అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. తాహసిల్దార్ నీలకంఠారెడ్డి, మృదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంత్యక్రియలకు 25 వేలు ఆయన భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన వీఆర్ఏగా గ్రామంలో చేసిన సేవలు మరువలేని వన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ బాలాంజనేయులు, ఆర్ఐ కిరణ్, వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

అసభ్యకర పోస్టులు, ఫొటో మార్ఫింగ్ పై కఠిన చర్యలు

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: ఫేస్ బుక్, ఇన్స్టరా గ్రామ్, యూట్యూబ్, వాట్సాప్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మిడియాలో మహిళల పట్ల అసభ్యకరమైన పోస్టింగ్లను సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని ఎస్ఐ మల్లికార్జున రెడ్డి హెచ్చరించారు.పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్ఐ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అసభ్యకరమైన పోస్టులు ఫార్వర్డ్ చేసిన వారితో పాటు గ్రూప్ అడ్మిన్ పై కూడా చర్యలు తీసుకొంటామన్నారు. ఏదైనా పోస్ట్ ఫార్వర్డ్ చేసేముందు ఆలోచించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తూ వారిపై సైబర్ కేసులు నమోదు చేస్తామన్నారు.

సాగునీటి సంఘాల ఓటర్ జాబితా ప్రచురణ

విశాలాంధ్ర - అగళి : మండలంలోని చెరువులకు ఈనెల 23న సాగునీటి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఓటర్ జాబితాను గురువారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయంలో ప్రచురించినట్లు తహసిల్దార్ సుబ్బారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చెరువు సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.అన్ని గ్రామ సచివాలయంలో ఓటరు జాబితాను ప్రచురించబడిందని అందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.

వైసీపీ సీనియర్ నాయకుడు తల్లి మృతి పలువురు సంతాపం

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నందిని జయ శంకర్ రెడ్డి మాతృమూర్తి చెన్నమ్మ(75) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు,ఆమె మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి,వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ అమె ఆత్మకు శాంతి చేకూరలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ వారి భౌతిక దేహానికి రాష్ట్ర మాజీ వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్, వాల్మీకి సంఘం అధ్యక్షులు పొగాకు రామచంద్ర , కన్వీనర్ సుధాకర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ నరసింహ, స్థానిక సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు, రమ కాంత్ రెడ్డి, కొండల రాయుడు, చెన్నకేశవ,మరియు మండల నాయకులతో పాటు కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 08, నవంబర్ 2024

తాటాకు చప్పుళ్లకు భయపడం

వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపాటు..



విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: ప్రభుత్వ అసమర్ధ పాలనను ప్రశ్నిస్తున్న వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు, వేధింపులకు పాల్పడుతూ ఏపీని అరాచకాంధ్రప్రదేశ్‌గా మార్చారని అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడి మండిపడ్డారు. ఈ తాటాకు చప్పుళ్లకు భయం దేది లేదని, ఎంతవరకైనా వెళ్తామని స్పష్టం చేశారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు అవుతోందని, ఇది మంచి ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ ప్రజాకంఠక పాలన అందిస్తున్నారని మండపడ్డారు. ప్రభుత్వ అసమర్ధతను ప్రశ్నిస్తుంటే వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు,పవన్‌కళ్యాన్ మాట్లాడిన వీడియోలతో సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తుంటే గొంతునొక్కుతున్నారని విమర్శించారు. చివరకు ఏ పోలీస్‌స్టేషన్‌లో ఉంచారో కూడా తెలియజేయడం లేదన్నారు. ఇటీవల అనంతపురం పర్యటన సందర్భంగా డీజీపీ తిరుమలరావు రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటామని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. కానీ వాస్తవ పరిస్థితి మరోలా ఉందన్నారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు మాట వినకుంటే సస్పెండ్ చేయడమో, బదిలీ చేయడమో చేస్తు న్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 41 ఎ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని,కానీ సుప్రీం ఆదేశాలను కూడా ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తకు 41 ఎ నోటీసులు ఇచ్చి వదిలేసిన కారణంగా కడపలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజును గంటల వ్యవధిలో బదిలీ చేశారని తెలిపారు. ఇది ముమ్మాటికీ ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లను బ్లాక్ మెయిల్ చేయడమేనని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమర్థవంతమైన అధికారిగా విష్ణువర్దన్‌రాజును కడప ఎస్పీగా నియమించారని తెలిపార. ఇప్పుడు బదిలీ చేసి అధికారులం దరినీ గుప్పెట్లో పెట్టుకోవాలని భావిస్తున్నారా? అని ప్రశ్నించారు. "ఎన్నికలకు ముందు కరెంట్ చార్జీలను పెంచేది లేదని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే రూ.17 వేల కోట్ల భారం వేస్తున్నారు. ఎక్కడి కక్కడ టీడీపీ నాయకులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. మద్యం ఏరులై పారి స్తున్నారు..వీటన్నింటినీ సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తుంటే పోలీసులు అరెస్ట్ చేస్తున్నా రు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పా అని అన్నారు. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు తాము చెప్పి నట్లు నడుచుకోవడం లేదని కేబినెట్ సమావే శంలో చర్చించడం సిగ్గుచేటని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. అసలు ఐఏఎస్, ఐపీఎస్‌లకు మీరు ఏం చెబుతున్నారు? వాళ్లు ఏం వినడం లేదో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ప్రజలకు తెలియజేయాలన్నారు. అరాచకాలు చేయాలని వాళ్లకు చెబుతు న్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యా లను ప్రశ్నిస్తే చాలు అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తామంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నాయకులు పార్టీ శ్రేణులకు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. అవసం మైతే పోలీస్‌స్టేషన్లకు వెళ్లి అక్రమ కేసులపై ప్రశ్నించాలన్నారు. అనంతపురం జిల్లా బెళుగుప్ప మండలం నక్కలపల్లిలో వైసీపీ కార్యకర్త సంజీవరెడ్డిని బుధవారం అరెస్ట్ చేశారని, ఆరా తీస్తే పుట్టపర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసిందన్నారు. అక్కడి డీఎస్పీతో తాను మాట్లాడితే తమ వద్ద లేదని అంటున్నారన్నరు. రాష్ట్ర డీజీపీ, సీఎస్‌లకు పరిపాలనలో అనుభవం ఉందని, మీరు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతారని అన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం కాకుండా అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని సూచించారు. అధికారులు మాత్రమే శాశ్వతమని, రాజకీయ నాయకులు కాదన్నారు. అధికార పార్టీకి తొత్తులుగా మారొద్దని తెలిపారు. ఏ వైసీపీ నాయకుడు, కార్యకర్త కూడా అధైర్యపడొద్దని.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

శిక్షణ పేరుతో ఉపాధ్యాయులను శిక్షించడం సబబు కాదు

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ : ఉపాధ్యాయులు శిక్షణల పేరుతో బోధనకు దూరం చేస్తూ ఉపాధ్యాయులను శిక్షించడం తగదని, రెసిడెన్షియల్ శిక్షణ తరగతులను తక్షణం రద్దు చేయాలని ఎస్‌టి యు జిల్లా అధ్యక్షులుఎన్ రమణారెడ్డి , జిల్లా ప్రధనకార్యదర్శి ఎస్ రామాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం బ్రహ్మసముద్రం మండలంలో పిల్లలపల్లి, వేపులపర్తి ఉన్నత పాఠశాల ల్లో, నాగిరెడ్డి పల్లి , గొంచిరెడ్డి పల్లి, భైర సముద్రము ప్రాథమికోన్నత పాఠశాలలు, గోవిందయ్య దొడ్డి, ఎర్ర కొండాపురం ప్రాథమిక పాఠశాలల్లో ,ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ అనేక రకాలైన యాప్ ల తో బోధనేతర పనులు అప్పగిస్తూ గత ప్రభుత్వ చేసిన తప్పిదాలు పునరావృతం చేస్తోందని తెలిపారు. బోధనేతర పనులు పెంచుకుంటూ పోవడమే కాకుండా ఫౌండేషనల్ లిట్రసి అండ్ న్యూమరసి పేరుతో ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులను, లీడర్షిప్ ట్రెనింగ్ పేరుతో ఉన్నత పాఠశాలలప్రధానోపాధ్యాయులను పాఠశాలల్లో విద్యా బోధనకు దూరం చేయడం సబబు కాదని తెలిపారు. గతంలో శిక్షణా తరగతులు వేసవి సెలవుల్లో మాత్రమే నిర్వహించే వారని ప్రస్తుతం పాఠశాల పనిదినాల్లో నిర్వహించడం వల్ల ఉపాధ్యాయుల బోధనా సమయం తగ్గి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థులకు ఆపార్ ఐడీలు సృష్టించమని ఒక వైపు ఒత్తిడి తీసుకువస్తూనే, ఆధార్ అప్డేషన్ చేయించమని, పదవ తరగతి విద్యార్థులకు నామినల్ రోల్స్ తయారు చేయమని, ఎస్ ఎ ఎం పి 2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించమని, నవంబర్ 14వ తేదీన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ జరపాలని, పూటకొక మారు ఆపార్ అప్డేషన్ తెలుపమనడం, రోజుకొకసారైనా వెబెక్స్ చేపడుతూ బోధనను దూరం చేస్తూ ఉన్నారన్నారు.

ఎరువుల షాపులు తనిఖీ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలంలోని వివిధ ఎరువుల షాపులను గురువారం గుత్తి డివిజన్ వ్యవసాయ అధికారి వెంకటరాముడు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మకాలు మధ్య తేడాలను గుర్తించి షాప్ యజమానులను ఏడిఏ మందలించారు. ఫర్టిలైజర్స్ అమ్మకాలకు ఆన్లైన్ అమ్మకాలకు తేడా రాకుండా చూసుకోవాలని లేకుంటే యజమానులపై చట్టపరమైన చర్యలను తీసుకుంటామని తెలిపారు మీరు అమ్మిన ప్రతి వస్తువుకు వినియోగదారుడికి కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని రైతులు కూడా ఖచ్చితంగా షాపుల్లో కొనిన ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో ఉన్న అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద మంజూరైన నిధులతో వివిధ అభివృద్ధి పనులకు గురువారం స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు కలిసి భూమి పూజ చేసే పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ దాదాపు రూ,6.80లక్షల రూపాయలతో పిల్లలు ఆడుకోవడానికి వాలీబాల్ కోర్టు రన్నింగ్ ట్రాక్, కోకో కోర్టు, కబడ్డీ కోర్టు రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జ్ఞాన ప్రసూన టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ ,టౌన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, నాయకులు ప్యారం కేశవానంద ,రేగటి నాగరాజు, కౌకుంట్ల రవి, లాయర్ శ్రీనివాసులు, బోయ గోవిందు, రాజేష్,వార్డ్ మెంబర్ రామాంజనేయులు, మీనగు రవి ,స్కూల్ కమిటీ చైర్మన్ హరి చంద్ర టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యారం భరత్ చౌదరి, మలేరియా డివిజనల్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి గురుకులపాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

శింగనమల మరవ కొమ్మన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మరవకొమ్మన సిక్స్ వే సమీపంలో శ్రీ రంగరాయల చెరువు ఉన్నందున విగ్రహాన్ని, పార్కును ఏర్పాటు చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని, శ్రీ రంగరాయల సేవా సమితి సభ్యులు రామ్ చరణ్ యాదవ్, రైతులు ప్రజలు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కివినతి పత్రం అందించారు, జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న శింగనమల మరొకమ్మ చక్రాయపేట పంచాయతీలో గల సర్వేనెంబర్ 96 లో ప్రభుత్వ భూమి కలదు ఈ సర్వే నంబర్ లోజాతీయ రహదారి కి ఆనుకొని చరిత్రగల శ్రీ రంగ రాయల చెరువు నిర్మాణం చేసిన రంగరాయలు స్తూపం విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన పేరు తో రంగ రాయల ఉద్యానవనం, చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీని కోరారు, అందుకు ఆమె సానుకూలంగా స్పందించి అధికారులతో చర్చిస్తానన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు

విశాలాంధ్ర-రాప్తాడు: ఈనెల 9, 10, 23, 24తేదీల్లో రాప్తాడు నియోజకవర్గం లో ప్రత్యేక ఓటర్ నమోదు, సవరణల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సహాయ ఎన్నికల నమోదు అధికారి, రాప్తాడు తహశీల్దార్ పి.విజయకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో బి.ఎల్.ఓలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్ నమోదు చేసుకోవడానికి, తొలగించడానికి, ఓటరుకార్డులో సవరణ కొరకు, ఒకే నియోజకవర్గంలో వేరే పోలింగ్ కేంద్రానికి ఓటు మార్చుకోవడానికి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. 01/01/2025 నాటికి 18 ఏళ్లు పూర్తయిన యువతీ యువకులు మరియు ఓటరుగా నమోదు చేసుకోని వారు ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అదనపు బాధ్యతలు తగ్గించండి

విశాలాంధ్ర - నార్పల : అదనపు బాధ్యతల విధుల భారం నుండి తప్పించాలంటూ కోరుతూ గురువారం నార్పల మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం లు ఎంపీడీవో గంగావతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మా విధులలో వస్తున్న అదనపు బాధ్యతలు వాటి ఫలితంగా మా ఆరోగ్య సంరక్షణ కర్తవ్యాల పై ఏర్పడిన ప్రభావం గురించి ఎంపీడీవోకు వివరించాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 24 ప్రకారం ఆరోగ్య సేవలపై మాత్రమే ఉండాలని స్పష్టంగా చెప్పబడింది. జీవో ప్రకారం అనుకూలంగా ఏఎన్ఎంస్ మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ విధులను మాత్రమే అనుసరించాలని ఎంపిడిఓ ను కోరారు.

ఉపాధి హామీ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీలకు పనులు కల్పించి పనులను వేగవంతం చేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో దాసా నాయక్ అన్నారు. గురువారం బొమ్మనహాల్ ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించేలా ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించి ఉపాధి కూలీలకు పనులు కల్పించాలన్నారు .మండలంలోని ఆయా గ్రామాల్లో గోకులం షెడ్లు నిర్మాణ పనులు వేగవంతం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ భాగ్యలక్ష్మి, ఈసీ రాజేష్, టెక్నికల్ అసిస్టెంట్లు రమేష్,నాగేంద్ర ,బ్రహ్మయ్య ,తదితరులు పాల్గొన్నారు.

అవాస్తవాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర-పుట్టపర్తి : సోషల్ మీడియా లో అవాస్తవాలు ప్రచారంచేసిన, అసభ్యకరమైన పోస్టులు పెట్టిన, అటువంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న హెచ్చరించారు. గురువారం జిల్లా ఎస్పీ ఓ ప్రకటన విడుదల చేస్తు వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చే విధంగా, వ్యక్తిగత పేరుపైన ఫోటోలు మార్ఫింగ్ చేసిన, మాన అభిమానాలు దెబ్బ తినే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన, అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా మతపరమైన, సున్నిత అంశాల్లో అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రత లకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసభ్యకరమైన పోస్టులు పెట్టే వారిపై సైబర్ సెల్ సోషల్ మీడియా విభాగం నందు ప్రత్యేక నిఘా ఉంచామని, సదరు చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవన్నారు. అవాస్తవ ప్రచారాలను ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని ఎస్.పి సూచించారు. ఫేక్ న్యూస్ వ్యాప్తి లేదా ఫార్వర్డ్ చేసే వారిపై నిఘా ఉంచామని, నిజానిజాలు తెలుసుకోకుండా సోషల్ మీడియా లో పోస్ట్ చేసే వారిపై, షేర్ చేసే వారిపై, సంబంధిత గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి హెచ్చరించారు.

ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేయడం తగదు

ఎంపీపీ సుబ్బర హేమలతకు ఎంపీటీసీ పారిజాతమ్మ హితవు

విశాలాంధ్ర-ఆత్మకూరు: వైసిపి అధికారంలో ఉన్న 2019 నుంచి 2024 సంవత్సరం వరకు దోపిడిలు దౌర్జన్యాలు భూ ఖబ్జాలు, మహిళలపై దాడులు ఆఘాయిత్యాలు జరిగినది వాస్తవం కాదా బి. యాలేరు గ్రామానికి చెందిన కురుబ అలివేలమ్మను వైసీపీ నాయకులు ఇంట్లో నుంచి దౌర్జన్యంగా ఇడుచుకొని వచ్చి అలివేలమ్మ జుట్టును కత్తిరించి దాడి చేసిన రోజు నీవు నిద్రపోతున్నావా హేమలతమ్మ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై దాడులు జరగకూడదు అని దిశ చట్టం తెచ్చి ఎవరికీ న్యాయం చేసారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలపై దాడులు జరిగితే గన్ కంటే ముందు జగన్ వస్తాడు అని తప్పుడు ప్రచారాలు చేస్తిరి. మీ జగన్ వచ్చి ఎక్కడ ఎవరిని కాపాడారో చెప్పాలి. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక మహిళలు సంతోషంగా ఉంటున్నారు అనడానికి నిదర్శనం దీపం పథకం. మీ రాజకీయ ఉనికి కోసం మా ప్రభుత్వం పై బురద చల్లాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. మాజీ మహిళా కమిషన్ చెర్మన్ వాసిరెడ్డి పద్మ వైసీపీ నుంచి బయటికి వచ్చి మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పై పిర్యాదు చేసింది. నీవు కూడా మహిళలకు న్యాయం జరగాలంటే మహిళల పై అసభ్యకరంగా వ్యవహారిస్తున్న మాధవ్ పై కేసు పెట్టు. అంతే గాని ప్రభుత్వం పై బురద చల్ల కూడదన్నారు. మీ ప్రభుత్వం లో ఎంతో మంది మహిళలు పై జరిగిన అఘాయిత్యాలు అప్పుడు కనపడలేదా. మీ ప్రభుత్వం ఓడిపోయినా ఇంకా దౌర్జన్యాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోరన్నారు. డ్వాక్రా మహిళలకు అన్యాయం చేసి ఒక్కో మహిళతో 10.000 రూపాయలు అక్రమంగా వసూలు చేసి అమ్మ డైరీ అని పెట్టి సొంత తల్లిని డైరీ చైర్మన్ గా పెట్టుకొని మహిళలకు మోసం చేసింది మీ నాయకుడు ప్రకాష్ రెడ్డి అనేది గుర్తు పెట్టుకో హేమలత. గ్రామ స్థాయిలో ఏజెన్సీలు పెట్టుకొని పాలు తీసుకోని కోట్ల రూపాయలు దండుకొని కనీసం వారికీ బిల్లులు కూడా చెల్లించకుండా మోసం చేసిన ఘరానా మోసగాడు మీ ప్రకాష్ రెడ్డి అని గుర్తు పెట్టుకొని మాట్లాడాలి. ఇప్పటికే ఇలాంటి తప్పుడు రాజకీయాలు చేసి రాష్ట్రంలో కనీసం మీ పార్టీ కి ప్రతిపక్షం కూడా లేకుండా రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారనేది గుర్తు పేట్టుకో భవిష్యత్తులో కూడా మీ పార్టీ సమాధి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ మహిళా నాయకురాలు లక్ష్మీదేవమ్మ, చెన్నమ్మ,మారెక్క పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం జోరు..



విశాలాంధ్ర-కూడేరు: ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు సభ్యత్వ నమోదు కార్యక్రమాలను వేగవంతం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుందారపు శ్రీధర్ చౌదరి ఆధ్వర్యంలో గురువారం కూడేరు మండలం పి. నాగిరెడ్డిపల్లి అంబేద్కర్ కాలనిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024సభ్యత్వ రుసుము ఎప్పటిలగా 100 రూపాయలు మాత్రమే పార్టీ సభ్యత్వం రుసుము నాయకులు, కార్యకర్తలు స్వయానా వారే చెల్లించి తెలుగుదేశం పార్టీ పార్టీ సభ్యత్వాన్ని గ్రామాలలోవందల సంఖ్యలో నమోదు చేసుకోవడం జరుగుతున్నదని తెదేపా నాయకులు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాదవశాత్తు చనిపోయిన కార్యకర్తలకు రూ 10వేలు మట్టి ఖర్చులు,సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఇన్సూరెన్స్ రూ 2లక్షల నుంచి రూ 5లక్షలకు పెంచబడినది,వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్య ఉపాధి కోసం సాయం,పి.నాగిరెడ్డిపల్లి బీసీ కాలనీ, అంబేద్కర్ కాలనిలో ప్రతి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డు గురించి ప్రతి ఒక్కరికి వివరించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అలాగే మండలంలోని గోటుకూరు, రామచంద్రపురం, కమ్మూరు, అరవకూరు, కలగళ్ల, మరుట్ల123 కాలనీలలో, ఉదిరిపికొండ, జల్లిపల్లి, కొర్ర కోడు గ్రామాల యందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు జోరు పెంచారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, జిల్లా నాయకులు, ఆయా గ్రామాలలోని తెదేపా కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్నేహ పూర్వకమైన పోటీలు అలవర్చు కోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఆట పోటీలు స్నేహపూర్వకమైన వాతావరణంలో జరిగితే క్రీడల పట్ల ప్రతి ఒక్కరికి ఉత్సాహం నెలకొంటుందని టిడిపి నాయకులు జింకా పురుషోత్తం పేర్కొన్నారు. సందారాఘవ, సోదరుడు సందా రవి సహకారంతో నిర్వహిస్తున్న ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ గురువారం రెండో రోజుకు చేరుకుంది. క్రికెట్ టోర్నీలో ఐదు జట్లు పాల్గొన్నాయి. మొదటగా ఎంజీ వారియర్స్ వర్సెస్ బిగ్ డాడీస్ జట్ల మధ్య పోటీ నిర్వహించగా ఎంజి వారియర్స్ మొదట బ్యాటింగ్ చేసి 87 పరుగులు సాధించగా తర్వాత దిగిన బిగ్ డాడి జట్టు 88 పరుగులు సాధించింది. బిగ్ డాడీ జట్టు విజయాన్ని అందుకుంది. అనంతరం సంజయ్ నగర్ వర్సెస్ ఎర్రగుంట్ల జట్ల మధ్య పోటీ నిర్వహించగా సంజయ్ నగర్ జట్టు మొదటి బ్యాటింగ్ చేసి 70 పరుగులు సాధించగా ఎర్రగుంట జట్టు 71 పరుగులు సాధించింది. ఎర్రగుంట జట్టు విజయకేతనం ఎగరవేసింది. తర్వాత మారుతి నగర్ వర్సెస్ కత్తెకొట్టాల జట్ల మధ్య పోటీ నిర్వహించగా మారుతి నగర్ జట్టు 95 పరుగులు సాధించగా కట్టే కట్టాల జట్టు 77 పరుగులు సాధించింది . మారుతి నగర్ జట్టును విజేతగా ప్రకటించారు. ఈ టోర్నీ తర్వాత గరుడంపల్లి వర్సెస్ సీనియర్స్ జట్ల మధ్య పోటీ నెలకొనగా గరుడంపల్లి జట్టు 67 పరుగులు సాధించగా సీనియర్స్ జట్టు 68 పరుగులు సాధించి విజేతగా నిలిచింది. అనంతరం డివైన్ వర్సెస్ టి పి ఆర్ జట్ల మధ్య పోటీ నిర్వహించగా మొదట బ్యాటింగ్ దిగిన డివైన్ జట్టు 108 పరుగులు సాధించగా టిపిఆర్ జట్టు కేవలం 76 పరుగులు సాధించింది. ఇందులో డివైన్ జట్టు విజయకేతనం ఎగురవేసింది. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, తిరు ఫిరోజ్, టోర్నీ నిర్వాహకులు భరత్, సాయినాథ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు చేయించాలి

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పట్టణ అధ్యక్షుడు శ్రీరాములు కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి నగర పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి 20 వార్డులలో ప్రతి వార్డు నందు 500 మందికి తక్కువ కాకుండా సభ్యత నమోదు చేయించాలని అలాగే సభ్యత్వ నమోదు వలన వారి జీవితానికి ఒక భరోసా అని ఒక బాధ్యతాన్ని వారి వ్యక్తిగత ప్రయోజనాలను పార్టీ కాపాడుతుందని భవిష్యత్తులో ఏమైనా నామినేటెడ్ పోస్టులు కావాలన్నా స్థానిక సంస్థల అవకాశం ఇవ్వాలన్న పార్టీ పదవులలో అవకాశం కావాలన్న సభ్యత్వ నమోదు కచ్చితంగా చేయించుకోవాలని మెంబర్షిప్ 100 రూపాయలు కావున వారికి బీమా సదుపాయము ఉంటుందని తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా విద్యాభ్యాసం అందించే బాధ్యత తీసుకోవడం జరిగింది, అని సభ్యత్వ నమోదు వలన కలిగే ప్రయోజనాల గురించి ఆయన కార్యకర్తలకు తెలియజేస్తూ వెంటనే సభ్యత్వ నమోదులో వార్డుల ఇన్చార్జిలు బాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి ఇన్చార్జీలు రమణమ్మ, బాబల్ రెడ్డి ,నంజుండ ,నరేంద్ర ,రామలింగ ,రఘు, రామాంజనేయులు ,నారాయణ నాయక్ ,అస్లాం, దాదు ,చంద్రాయుడు ,సుబ్రహ్మణ్యం, బాబు నాయక్ ,సోము, మల్లికార్జున, ఈశ్వరయ్య ,గోపి ,అంజనాయక్ ,రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం

విశాలాంధ్ర-అనంతపురం: భూసమస్యలు పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు నిర్వహించిన ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని జిల్లాలో భూ సమస్యలపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి నేరుగా ప్రజలకు జిల్లా కలెక్టర్ సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలను తెలియజేయగా, భూ సమస్యల పరిష్కారం నిమిత్తమే ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.కొత్త భూములు ఏది రిజిస్ట్రేషన్ చేయకూడదని పైనుంచి ఆదేశాలు ఉన్నాయన్నారు.త్వరలో ఆప్రక్రియ పూర్తవుతుందని, చుక్కల భూమిని తొలగించడం, తర్వాత పట్టాదారుగా నమోదు చేసి రిజిస్టర్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవడం కూడా జరుగుతుందన్నారు. సచివాలయంలో,మీ సేవలో వెంటనే చుక్కల భూమిని తొల గించేందుకు సేవ కోసం దరఖాస్తు చేసుకోవా లని, సమస్య పరిష్కారం కావడానికి మూడు వారాల సమయం పడుతుందన్నారు. ఈ కార్య క్రమంలో డిఆర్‌ఓ ఏ.మలోల, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ ప్రారంభ దశలోనే నిలువరిద్దాం

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ : క్యాన్సర్ ప్రారంభ దశలోనే నిలువరిద్దాం.. ప్రజలను చైతన్యపరుద్దామని సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా .జి. యం ఎన్. ఉన్నతి పేర్కొన్నారు. గురువారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం డా .జి. యం ఎన్. ఉన్నతి మాట్లాడుతూ.. ఆధునిక జీవన శైలిలో ఎదురవుతున్న సమస్యలతో క్యాన్సర్ ముప్పున బారిన పడుతూ ఉన్నారని అన్నారు. మద్యం, ధూమపానం, ఆహార పదార్థాలులో రంగులు వినియోగం, రసాయనాలు , కాలుష్యం, క్రిమసంహారకలో దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మూర్తి, అకాడమిక్ డీన్ పి . రాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

జేఎన్టీయూఏ క్రికెట్ టీంకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర - జెఎన్టియు ఏ: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో బి.టెక్ మూడవ సంవత్సరము - ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదువుతున్న రౌతు మౌర్యా జవహర్లాల్ నెహ్రూ సంకేత్క విశ్వవిద్యాలయం క్రికెట్ టీం కు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ ఎంపికలు గూడూరు లోని ఆదిశంకర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో జరిగినట్లు, ప్రతిభ కనపరచిన రౌతు మౌర్యా లు యూనివర్సిటీ క్రికెట్ టీం కు ఎంపిక అయినట్లు ఆయన అన్నారు. ఎంపిక అయిన విద్యార్థిని కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని కమీషనర్ కు వినతి

విశాలాంధ్ర-గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని జెడ్ వీరారెడ్డి కాలనీని గురువారం గుత్తి మున్సిపల్ కమీషనర్ జబ్బర్ మియా పర్యటించడం జరిగింది. జెడ్ వీరారెడ్డి కాలనీ లో మౌలిక సదుపాయాలు లేవని కాలనీ లో సమస్యలు పరిష్క రించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి నిర్మల , 10 మంది కాలనీ వాసులు ఫోన్లు చేయడం తో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులందరూ మెయిన్ రోడ్లు,నీటి ట్యాంకులు,కరెంట్ ఫోన్లు,డ్రైనేజ్,చెట్లు విపరీతంగా పెరిగిపోవడంతో పాములు ఇండ్లలోకి రావడం జరుగుతుందని, వర్షం వస్తే కాలనీలో నుండి బయటికి వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నామని మంచినీరు లేవని అంగన్వాడి స్కూలు నీళ్ల ట్యాంకులు కరెంటు ఫోన్లు తదితర మౌలిక సదుపాయాలు మాకు కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జడ్ వీరారెడ్డి కాలనీలోనే కమిషనర్ జబ్బర్ మియాకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ జబ్బర్ మియా మాట్లాడుతూ కాలనీలో చెట్లు జెసిబి తో కొట్టి చేస్తామని మెయిన్ రోడ్ కి మెటల్ రోడ్డు వేసే ప్రయత్నం చేస్తామని నీళ్ల ట్యాంకులు తదితర సమస్యల పైన పరిష్కరించే ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల,శ్యామల,కాంతమ్మ, వెంకటలక్ష్మి,ప్రమీల కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర - అగళి : మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలో ఈనెల తొమ్మిది పది తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాహసిల్దార్ సుబ్బారావు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఆయా బూత్ లెవెల్ అధికారుల దగ్గర ఓటర్ నమోదు చేయించుకోవాలని అలాగే ఓటర్ సవరణ జాబితాకు సంబంధించి చేర్పులు మార్పులు ఉన్నాయెడల అందుకు సంబంధించిన ఆధారాలు పొందుపరిచి ఓటర్ జాబితాలో పేర్లను సరిదిద్దుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రపంచ నవజాత శిశు సంరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర - అనంతపురం : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి త్వరిత చికిత్స కేంద్రము నందు రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా కార్యక్రమ జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుత్రి కడప వారి సహకారంతో బరువు తక్కువగా పుట్టిన, నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, మరియు గుండె లోపం, రక్తహీనత ఇతర వ్యాధులతో బాధపడుతున్న పిల్లలను సమీకరించి వారికి కంటి రెటీనా పరీక్షలను 'రెడ్ కామ్' అనే పరికరంతో స్క్రీన్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు డి సి హెచ్ ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలత, డాక్టర్ సంజీవప్ప,చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డా. శ్రీవిద్య, కంటి పరీక్షా నిపుణురాలు జ్ఞాన ప్రసన్న, మేనేజర్ రజిత, స్టాఫ్ నర్స్ దివ్య మరియు మౌనిక పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలు వెల్లువ

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో మునెప్ప, డిప్యూటీ తాహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలలో గతంలో సిసి రోడ్ల పనులకు టెంకాయలు కొట్టమే గాని, ఎలాంటి సిసి రోడ్లు వేయలేదని, పంచాయితీలో సర్పంచులకు ఎలాంటి గౌరవంగాని, ఎలాంటి పనులుగాని ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేసిన వారి తప్పిదాల వలన అధికారులు మాత్రం డుమ్మా కొడుతూనే ఉన్నారు కానీ, హాజరు కాకపోవడం వలన ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధులుగా మేము ఎవరికి చెప్పుకోవాలని, గత సమావేశంలో సమస్యలను వివరించిన అధికారులు మాత్రం సమస్యలు పరిష్కరించలేదని ఆయన ఆగ్రహించారు. రాబోవు సమావేశానికి ఏఒక్క అధికారి గై ర్హాజరైన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డాక్టర్ మోనా మాట్లాడుతూ ఆరోగ్యపరంగా అప్పుడే పుట్టిన పిల్లల నుండి 14 సంవత్సరాల పిల్లలలో ఎత్తు, బరువు, మాట, నడక, గుండె జబ్బు లాంటి వ్యాధులు ఉన్నవారికి హిందూపురంలో ఆపరేషన్ చేయిస్తామని, మండలంలో ఇలాంటివారు ఎవరైనా ఉంటే సంప్రదించాలని, ప్రభుత్వ వైద్యశాలలో 24 గంటలు ప్రజలకు వైద్యం అందిస్తున్నామన్నారు. మండలంలో 108 అందుబాటులో లేదని, కంటికి కానరాలేదని ఎప్పుడు ఎక్కడ ఎవరు ఫోన్ చేసినా అందుబాటులో లేమని, మరొక మండలానికి ఫోన్ చేయమని సమాధానాలు ఇస్తున్నారని ప్రజా ప్రతినిధులు తెలుపగా ఇకపై 108 అందుబాటులో ఉంచుతామని ఆమె సమాధానమిచ్చారు. విద్యుత్ ఏయి నాయక్ మాట్లాడుతూ త్వరలో మండలంలో సోలార్ సిస్టం సబ్సిడీతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వినియోగదారులకు సోలార్ వలన వేలాది రూపాయలు భారం తగ్గుతుందని దీనిని మండలంలోని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. మండలంలో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే సమస్యను పరిష్కరిస్తామన్నారు. నూతన ఏపిఎం సుహాసిని మాట్లాడుతూ మండలంలో ఏడు వేల మంది మహిళ సంఘ సభ్యులు ఉన్నారని, శ్రీనిధిలో అనేకమైన సమస్యలు ఉన్నాయని త్వరలో వాటి వివరాలు సేకరించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పశువైద్యాధికారి ధనుంజయ్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలకు మండలానికి పశు వైద్య డాక్టర్ రావడం జరిగిందని మినీ గోకులాల లోన్ల కొరకు లబ్ధిదారులు అప్లై చేసుకోవాలన్నారు. లోన్ తీసుకున్న వారికి ప్రభుత్వం తరఫున హౌసింగ్ శాంక్షన్ కాదన్నారు. డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో ప్రత్యేకంగా గ్రామ సభలను వచ్చే నెల 5 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలన్నారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ హౌసింగ్ లబ్ధిదారులు పెండింగ్ బిల్లులను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే బిల్లును మంజూరు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీవో అమరావతి, ఎంఈఓ జిలాన్ భాష, అనిల్ కుమార్, హార్టికల్చర్ లావణ్య, ఫారెస్ట్ బీట్ జెసి వెంకటేశులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.